# పటం కథ

పటంపై ఉన్న బొమ్మలను చూపుతూ పాటరూపంలో చెప్పే కథ పటం కథ. ఈ కథను తోటి (షెడ్యూలు తెగ) వారు "నాయక" (షెడ్యూలు తెగవారికి) వారలకు చెపుతారు. వినేవారు, చెప్పేవారు యిద్దరూ షెడ్యూలు తెగలవారే. వేరేవారి దగ్గర ఈ కథ చెప్పరు. ఈ కథకు చరిత్ర ఈ విధంగా చెబుతూవుంటారు :

శ్రీ కృష్ణులవారు వివాహంచేసుకున్నప్పడు "నాయకులు", "తోటి" కులస్థులు ఆ వివాహానికి హాజరయి ఆయనకు కానుకలు చదివించారు. అప్పడు "తోటి"వారు శ్రీకృష్ణులవారితో వారికి ఏదైనా ఉపాధి కలిపించమనికోరగా ఆయన తన మహిమవల్ల పటాన్ని సృష్టించి ఆ పటాన్ని తోటివారికిచ్చి వారిని "నాయకులకు" కథ చెప్పి బిక్షాటన చేసుకోండి అని చెప్పారు. అప్పటి నుండి వీరు ఒక్క "నాయకుల" వారికే ఈ కథ వినిపించి వారివద్దనుండి దానం, కానుకలు ప్రతిగాపొందుతున్నారు.




**వీరు చెప్పే కథలు :**

(1) కృష్ణలీలలు (2) పాండవుల జననం (3) విరాటపర్వం (4) గయోపాఖ్యానం (5) సుభద్రా కల్యాణం (6) రంభరంపాల (7) ఆదివాసుల కథ (8) పద్మనాయకుల జననం (9) అల్లిరాణి మొదలయినవి.

వీరి పాటకు పల్లవి "రామ రామ రామ శ్రీరామ"

పటం ఖరీదు రూ. 25,000/- లు ఉంటుంది. పాతపటం పాడైపోయినప్పడు పసుపు కుంకుమలు పెట్టి కొబ్బరికాయలు కొట్టి, రవికలగుడ్డలతో సహా నీటిప్రవాహంలో వదిలిపెడతారు.

ఈ కథ చెప్పే బృందంపేరు జ్ఞానం కనకయ్య బృందం. వీరిది పోలారం గ్రామం, దుర్గాండి మండలం, వరంగల్ జిల్లా.